PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

THE ANDHRAPATRIKA
Regd. H / VJ. No. 49
FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO.
16-4-1975

నేడే ప్రారంభము
శ్రీ లక్ష్మీ షో రూము
నూజివీడు, కృష్ణాజిల్లా.

22 కే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
బాపాలాల్ & కం.

భారత్‌లో విలీనం కావడానికి సిక్కిం ప్రజల సమ్మతి: రిఫరెండంలో వెల్లడి

"స్వయంపోషకంగా మరేం లేదు..."

బోగ్యాల్ విజ్ఞప్తి భారత్ వైఖరి



హా కీ జట్టు కు ముఖ్యమంత్రి సన్మానం

ప్రవాసాంధ్రుల విద్యా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

మాజీ శాసన సభ్యుడు శ్రీ రామసుబ్బారెడ్డి దారుణ హత్య

అమెరికా కు చుక్కెదురు

మొరార్జీ ప్రాణాలను కాపాడడానికే గుజరాత్‌లో ఎన్నికలకు నిర్ణయం: ప్రధాని ప్రకటన

ఏప్రిల్ 18న రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

గుజరాత్‌లో జూన్ మొదటి వారంలో ఎన్నికలు

జమ్ము-కాశ్మీర్‌లో కాంగ్రెసు కర్తవ్యం

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంక్ సహాయం కోసం ప్రయత్నం

ఆంధ్రపత్రిక

రాక్షస నామ సంవత్సరాది సంచిక

వెల : మూడు రూపాయలు

రాక్షసనామ సంవత్సరం పంచాంగముతో సహా

ఆంధ్రపత్రిక
విజయవాడ.

ఈ నెలాఖరులో అబ్దుల్లా మంత్రి వర్గం విస్తరణ

రైల్వే ఉద్యోగుల దోపిడీ వారిపై మీసా క్రింద చర్యలు

[illegible], ఏప్రిల్ 15 : రైల్వే [illegible] [illegible] రైల్వే మంత్రి శ్రీ [illegible] త్రిపాఠి అన్నారు.

[illegible] రైల్వే వారో [illegible] ప్రయాణికులకు సౌకర్యాలు కలుగ చేసేందుకే కృషి చేస్తున్నానని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు పేరుపొందిన టెండర్లు [illegible] ఈ క్రింది సంతకదార్ [illegible] కోరబడుచున్నవి. (1) గుత్తి [illegible] గల 220 కె. వి. [illegible] (2) చిత్తూరు జిల్లాలో శ్రీ కాళహస్తి [illegible] 16 కిలోమీటర్ల దూరములో 10.7. కిలోటన్నుల [illegible] (3) గూడూరు రైల్వే స్టేషను నుండి గూడూరు టి. ఎల్. సి. స్టోర్సుయార్డు వరకు తిరిగి అదే స్థానానికి [illegible] 1975–76 రవాణా చేయుట.

టెండరు స్పెసిఫికేషను యొక్క కాపీలు పొందగోరువారు [illegible] టి. ఎల్. సి. కడప, వారి కార్యాలయం నుండి సెట్టు ఒకటికి రు. 5–15 లు (తిరిగి ఇవ్వని విధంగా) [illegible] టి. ఎల్. సి. సర్కిల్, కడప వారి పేర 30–4–1975 తేదీ సాయంత్రం 3 గంటలవరకు [illegible] పొందవచ్చును. ఆ తేదీ తరువాత వచ్చిన అభ్యర్థనలు చెల్లనివిగా పరిగణించబడును.

1–5–1975 తేదీ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే టెండర్లు తీసుకొనబడును. వచ్చిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండరర్లు లేక వారి అనుమతి పొందినవారి సమక్షంలో తెరువ బడును.

టెండర్లు వాని నిబంధనలకు పూర్తిగా లేక పాక్షికంగా మార్చుటకు, లేక పూర్తిగా రద్దు చేయుటకు ఈ క్రింది సంతకందారు అధికారం కలిగియున్నారు.

గ్రామ్సు : "TRALICON" — పి. కృష్ణమూర్తి,
ఫోన్ : 221 — [illegible] టి.ఎల్.సి. సర్కిల్, కడప.

కృష్ణా జిల్లా పరిషత్ - చిలకలపూడి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారి కార్యాలయం
టెండరు నోటీసు నెం. 1/75-76 తేది 8-4-75

సీలు వేయబడిన టెండరులు నిర్ణయించిన ఫారములలో ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడి వారిచే ది. 23–4–75 సాయంత్రము గం. 4.00 వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము గం. 4.15 నిముషములకు టెండరుదార్ల సమక్షములో టెండరులు తెరువబడును.

ఎగ్జిక్యూటివు ఇంజనీరు, జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడివారిచే ది. 17-4-75 నుండి 21–4–75 వరకు ఆఫీసు పని చేయు రోజులలో పనిచేయు వేళలందు టెండరు ఫారములకు దరఖాస్తులు స్వీకరింపబడును. టెండరు ఫారము ఖరీదు 'కృష్ణా జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్‌కు' సేల్సుటాక్సు 0.40 పైసలు సేల్సు టాక్సుకున్నా జమచేసి వేరు వేరు చలానాలు దరఖాస్తుకు జతపరచవలెను. టెండరు ఫారములు ది. 22–4–75 న ఇవ్వబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు రోజులలో ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనియొక్క పేరు	ప్రమదు దరావత్తు	కాంట్రాక్టు పద్ధతి	పనిచేయుటకు నిర్ణయించిన కాలము	టెండరు ఫారము ఖరీదు	అమ్మకపు పన్ను
1	2	3	4	5	6	7
1.	[illegible] 23/8 ఎం. ఎ. రోడ్డునుండి గుడివాడ మీదుగా [illegible] వరకు గల రోడ్డు పని మెటలు వేయుట.	రు.1575	ఎల్.ఎస్.	6 నెలలు	రు. 20.00	రూ. 0.85
2.	దేవరపల్లి నుండి భారీ [illegible] పొలెం మీదుగా సరివిందపల్లి రోడ్డు పని మెటలు వేయుట.	రు. 1500	ఎల్.ఎస్.	6 నెలలు	20.00	0.85

(సం.) సి.హెచ్. కేశవరావు.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
జిల్లా పరిషత్, కృష్ణా, చిలకలపూడి.

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం
ద్వారకా తిరుమల — టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో వెలసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం [illegible] కంట్రాక్టరుల నుండి సీల్డు టెండర్లు [illegible] కోరబడుచున్నవి. 28–4–75వ తేదీ సోమవారం సాయంత్రం 4 గం.లకు దేవస్థానం ఆఫీసులో దాఖలు చేయవలెను. టెండరు ఫారము 16–4–75వ తేదినుండి 26–4–75వ తేదీ శనివారం సాయంత్రం 5 గం. వరకు ఆఫీసు పనిచేయు సమయములో పొందవచ్చును. [illegible] 28–4–75వ తేదీ సాయంత్రం 4–30 గం.లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు [illegible] టెండరుదార్ల సమక్షమున తెరువబడును. [illegible] మిగతా షరతులు దేవస్థానం ఆఫీసు పని చేయు సమయములో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	పని అంచనా మొత్తం	ధరావత్తు	టెండరు దాఖ్యుమెంటు ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5	6
1.	శ్రీ వెంకటేశ్వరస్వామివారి [illegible]	రు. 13300/-	రు. 665/-	రు. 10/-	2 నెలలు
2.	శ్రీ వెంకటేశ్వర స్వామి [illegible]	3900/-	195/-	5/-	1 నెల
3.	శ్రీ [illegible]	1400/-	35/-	5/-	1 నెల
4.	[illegible] శ్రీ వెంకటేశ్వర స్వామివారి [illegible]	13300/-	665/-	10/-	2 నెలలు
5.	[illegible]	1800/-	90/-	5/-	1 నెల

[illegible] 15–4–75.

(సం.) డి. యస్. శాస్త్రి
అసిస్టెంటు కమీషనరు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నాగార్జున పీఠంలో శ్రీ పి. వి. నరసింహారావు 13వ తేదీ ఉదయం విశ్వతెలుగు కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు. వేదికపై కూర్చున్నవారిలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ గ్విన్ ప్రభృతులు వున్నారు.

ఈజిప్టు కొత్త ప్రధాని సలీమ్

కైరో, ఏప్రిల్ 15 : అంతరంగిక శాఖమంత్రి, మాజీ పోలీసు అధికారి అయిన శ్రీ మందోసలీమ్ (వయస్సు 55)ను ఈజిప్టు నూతన ప్రధాన మంత్రిగా అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్ నిన్న రాత్రి నియమించారు.

ఈజిప్టు ఆర్థిక పరిస్థితిని మెరుగ పరచేందుకు కొన్ని ముఖ్యమైన మార్పులు వరుగవలసి [illegible] ఆనంతరం నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ సలీమ్‌ను ఆయన కోరడం జరిగింది.

"నేను ముఖాలు మారాలని కోరడం లేదుగాని, వైఖరి, విధానాలు మారాలని కోరుతున్నాను" అని శ్రీ సాదత్ [illegible] తెల్పారు.

శ్రీ సలీమ్‌ను సంప్రదించి, మంత్రి వర్గంలో పెద్దసెట్టున మార్పులు చేయాలని అధ్యక్షుడు [illegible] "[illegible]"

అధ్యక్షుడు శ్రీ సాదత్‌పై తిరుగుబాటుకు [illegible] శ్రీ సలీమ్‌ను 1971 లో అంతరంగికశాఖ మంత్రిగా నియమించడం జరిగింది. శ్రీ సాదత్‌కు [illegible] 1973 నుండి ఉపప్రధానిగా వున్నారు. [illegible]

మానవ కళ్యాణ మార్గం: కుర్తాళం పీఠాధిపతి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: ఏ ప్రాంతం నుంచి [illegible] [illegible]

విజయవాడలో కబాడీ పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 15: [illegible] [illegible]

నాంఫెన్ విమానాశ్రయం సిహనూక్ దళాల వశం

నోంపెన్, ఏప్రిల్ 15: [illegible] పోచెంటాంగ్ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకున్నవని, రాజధాని నాంఫెన్ పతనం సమీపించినదని [illegible] రేడియో నేడు ఒక ప్రకటనలో తెలియ చేసింది. [illegible] కంబోడియాను దాదాపు పూర్తిగా విముక్తి చేశాం.

[illegible]

కచార్ జిల్లాలో తుపాను

సిల్చార్, ఏప్రిల్ 15 : కచార్ జిల్లాలోని [illegible] తుపాను సంభవించి [illegible] ప్రాణనష్టం జరిగినట్లు వార్తలు రాలేదు.



కేంద్ర కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ జగన్నాథ పహాడియా నుంచి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక తపాలా బిళ్ళలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు స్వీకరించిన దృశ్యం.

రాష్ట్రంలో మహిళాభ్యుదయానికి కోటి రూపాయలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యివ్వాళ సాయంత్రం కాకతీయనగర్‌లో జరిగిన తెలుగు మహిళాగోష్ఠిలో పాల్గొంటూ రాష్ట్రంలో మహిళాభ్యుదయానికి ప్రభుత్వం ఒక కోటి రూపాయలు కేటాయించనున్నారు.

[illegible] గోష్ఠిలో శ్రీమతి [illegible] పాల్గొన్నారు. [illegible]

ప్రేక్షకులను ఆనందపరచిన సాంస్కృతిక కార్యక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: "విశ్వమంతటా తెలుగు వెలిగే సంవత్సరం, ఇది తెలుగు జాతి చిరకాలం నిలిచే సంవత్సరం" డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన ఈ గేయాన్ని [illegible]

[illegible]

యువతరంలో నైతిక పునరుజ్జీవనం : తెలుగు మహాసభ గోష్ఠిలో విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 15 : [illegible]

[illegible]

రావల్పిండి, ఏప్రిల్ 15 : [illegible] ఇస్లామాబాద్ వస్తారు. [illegible] రోజుల పాటు వుండి చర్చలు జరుపుతారని అధికార వర్గాల వారు తెలియజేశారు.

[illegible] చర్చలు జరుపుతారు.

గృహ నిర్బంధంలో వున్నట్లుం చోగ్యాల్ ప్రకటన : ప్రధానితో చర్చకు షరతులు

గాంగ్‌టక్, ఏప్రిల్ 15 : [illegible] "గృహ నిర్బంధం"లో ఉన్నానని చోగ్యాల్ [illegible]

[illegible] శ్రీ గురుబచన్‌సింగ్ [illegible] ఆయన వివరించారు.

[illegible] అభిప్రాయ సేకరణ (రిఫరెండం) గురించి అడగ్గా, విదేశాల నుంచి వచ్చిన తటస్థ అధికారి పర్యవేక్షణలో జరిగినప్పుడే దానికి అర్థం ఉంటుందని ఆయన అన్నారు.

రాజకీయ అధికారి శ్రీ గురుబచన్‌సింగ్ వివాదించగా చోగ్యాల్ ఒక రేడియోను వాడుకున్నారన్న విషయమే తనకు తెలియదని అన్నారు.

చోగ్యాల్ గృహ నిర్బంధంలో వుండేటపుడు తన భవనంలో [illegible] సమావేశం నిర్వహించ గలిగి వుండేవారని భారత ప్రభుత్వ కార్యాలయం వర్గాలవారు చెప్పారు.

[illegible] తెలిపారు.

[illegible] అని ఆయన అన్నారు.

[illegible]

[illegible] చోగ్యాల్ తెలిపారు.

భూసంస్కరణల వంటి ప్రధాన సమస్యల విషయంలో సిక్కిం కాంగ్రెస్‌లో ఐక్యమత్యం లేదని ఆయన చెప్పారు.

ప్రధానిని కలుసుకోవాలని తాము పదేపదే కోరుతున్నామని అంటూ, సిక్కింకు ప్రత్యేక ప్రతిపత్తి వుండాలని, పూర్తిగా బాధ్యతాయుత మైన ప్రభుత్వం ఏర్పడాలన్నవి ప్రధానినిగాని మరొకర్నిగాని కలుసుకోవడానికి తమ షరతు అని ఆయన వివరించారు.

[illegible]

తెలుగులో బ్యాంకు లావాదేవీలు

[illegible], ఏప్రిల్ 15 : [illegible]



నేటి ఉదయం నాగార్జున పీఠంలో జరిగిన 'అంతర్జాతీయ తెలుగు భాషాసంస్థ స్థాపన'పై జరిగిన గోష్ఠిలో పాల్గొన్న శ్రీ గ్విన్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ గోపాలరావు ఎక్బోటే ప్రభృతులు.

గుడివాడ వార్తలు

గుడివాడ, ఏప్రిల్ 15 : గుడివాడ పట్టణ [illegible] అసోసియేషన్ వారు [illegible] ఈ క్రింది తీర్మానాలు చేశారు.

[illegible]

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వాన చార్మినార్ నుండి కాకతీయ నగర్‌కు కన్నులపండువుగా నడిచిన ఊరేగింపు దృశ్యాలు.

అహింసాయుత ఉద్యమానికి సంసిద్ధంకండి

—శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

కడప, ఏప్రిల్ 15: సంపూర్ణ విప్లవం సాధించడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమంలో పాల్గొనడానికి ఏమాత్రం జంకకుండా సన్నద్ధం కావలసిందిగా న్యాయవాదులకు విద్యార్థులకు లోక్‌సభ మాజీ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల న్యాయవాదుల సమావేశంలో ఆయన నిన్న ఆదివారం ప్రసంగించారు.

మహాత్మాగాంధి, నెహ్రూ ప్రభృతుల తరువాత దీనుల సామాన్యుల అగచాట్లను తీర్చడానికి శ్రీ జయప్రకాశ్ లాంటి నాయకులు లభించడం విశేషంగా పేర్కొన్నారు. దేశంలో అన్ని విధములయిన అవినీతిని క్షాళనంచేసి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగల వ్యక్తి ఆయన ఒక్కరేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తన నలుబది సంవత్సరాల రాజకీయ జీవితాన్ని జ్ఞాపకంచేస్తూ తాము నిర్వహించిన పదవుల పేర్కొంటూ జీవితంలో ఇంకా తమకు ఏదీ కావాలన్న ఆశలేదని అన్నారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ విప్లవ సాధనలో శ్రీ జయప్రకాశ్‌కు తోడ్పడవలెనన్నారు.

అవినీతి, ఆశ్రిత పక్షపాతం లంచగొండితనం ఏదో కొద్ది రూపంలో బ్రిటిష్‌వారి హయాంలో కూడా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చాక కూడా ఉన్నాయి. అయితే యిటీవల కొద్ది సంవత్సరాలలో పెచ్చరిల్లి ప్రజాజీవనాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు.

అవినీతిని ఎదుర్కొనలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. ఉన్నత కార్యాలయ స్థాయి నుండి తాలూకా కార్యాలయం స్థాయి వరకు అవినీతి బాగా వ్యాపించిందన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రాక సందర్భంగా పట్టణంలో పెక్కు స్వాగత తోరణాలు కట్టారు. వేలాది ప్రజ బహిరంగ సభకు హాజరయి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు.

గుంటూరు, ఏప్రిల్ 15: పొడుగు పింజ ప్రత్తిని ఎగుమతి చేయాలన్న రైతుల సదస్సు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. డి. జేకాడ్ (న్యూఢిల్లీ) సూచనకు ఆంధ్రప్రదేశ్ ప్రత్తి రైతుల సంఘం హర్షం వెలిబుచ్చింది.

ఎగుమతి వాణిజ్యం కంట్రోలును వసతించి ప్రత్తి ఎగుమతికి అనుమతించాలని సంఘ కార్యదర్శి శ్రీ ఎం. ఇస్మాయిల్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కృష్ణా జిల్లా 7వ క్లాస్ కామన్ పరీక్షలలో 72 శాతం కృతార్థులు

మచిలీపట్నం, ఏప్రిల్ 15: కృష్ణా జిల్లాలో మార్చి 7నలో జరిగిన 7వ తరగతి కామన్ పరీక్షకు హాజరయిన 24533 లో 17665 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఫలితం వచ్చిందని జిల్లా విద్యాధికారి శ్రీ డి. వెంకటసుబ్బయ్య తెలిపారు. అత్యధిక మార్కులు 600కి 532 వచ్చి ప్రథమస్థానం పొందిన నెంబరు 14658. ఈ విద్యార్థి పేరు సి. రాజేశ్వరరావు. జగ్గయ్యపేటలోని జిల్లాపరిషత్తు బాలుర పాఠశాలకి చెందినవాడు. ఉయ్యూరు సి. బి. ఎం. పాఠశాలకి చెందిన నెంబరు 8575 ఎం. సరోజ, 8601 పి. ఉమాదేవి ఇద్దరికీ 600కి 526 మార్కులు వచ్చి ద్వితీయ స్థానాలు లభించాయి. తృతీయస్థానంలో 524 మార్కులు వచ్చిన నెంబరు 12882 పొనాయిపాలెంకు చెందిన జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థిని రావి స్వర్ణలతాదేవికి లభించిందని ఈ అధికారి తెలిపారు.

ఉత్తీర్ణులయిన వారి జాబితాలు నేటి సాయంత్రం పాఠశాలలకి పంపుతున్నామని ప్రైవేట్ అభ్యర్థులు మాత్రం వారు పరీక్షకు కూర్చున్న పరీక్ష కేంద్రాలలో వివరములు తెలుసుకొనవచ్చునని ఈ అధికారి అన్నారు. (స్వ.వి.)

—:o:—

బీహార్ మంత్రుల ఆస్తుల ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 15: బీహార్ మంత్రులు వారంరోజులలోగా తమ ఆస్తులను ప్రకటిస్తారు. ముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా యీ విషయం ప్రకటించారు.

శ్రీ జయప్రకాశ్ ఉద్యమ సందర్భంగా రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలో ఉన్న అందరిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేశామని ముఖ్యమంత్రి చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా కూడా ఈ ఉత్తర్వు ననుసరించి విడుదల అవుతారు.

మంత్రులశాఖలను కూడా ప్రకటించారు.

సిక్కిం పరిణామాలపై చైనా వ్యాఖ్యలు: ప్రధానమంత్రి విమర్శ

జమ్మూ, ఏప్రిల్ 15: చోగ్యాల్ భవిష్యత్తుపై జనవాక్యం సేకరించడం సహా సిక్కింలో ఇటీవల కలిగిన పరిణామాలపై ప్రతికూల వ్యాఖ్యలు చేసినందుకు చైనాను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పరోక్షంగా విమర్శించారు.

సిక్కింలో జరిగిన జనవాక్య సేకరణ "మాయ"ని చైనా చేసిన వ్యాఖ్యపై మీ అభిప్రాయం ఏమిటని పత్రికా విలేకరులు ఈ వేళ విమానాశ్రయంవద్ద శ్రీమతి గాంధీని అడిగారు.

"చైనీయులు ఇప్పుడు చాలా అంటున్నారు. పాకిస్తాన్ హయంగా (ఆక్రమిత కాశ్మీర్‌లో) ప్రవేశించినప్పుడువారు ఏమీఅనలేదు." అనిఆమె సమాధానం చెప్పారు.

"టిబెట్‌లోవారు చేసింది ఏమిటి ?అని ఆమె ప్రశ్నించారు.

భారత సమాఖ్యలో సమగ్రమైన రాష్ట్ర ప్రతిపత్తి కోరుతూ సిక్కిం శాసనసభచేసిన తీర్మానంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని ఒక విలేఖరి ప్రశ్నించగా, "అందు నిమిత్తం చాలాకాలంగావారు ఉద్యమం జరుపుతున్నారు" అని శ్రీమతి గాంధి జవాబు చెప్పారు.

పత్రికా విలేఖరులకు, శ్రీమతి గాంధికి మధ్య పదినిమిషాలసేపు నడచిన ప్రశ్నోత్తరాలలో చాలా విషయాలు ప్రస్తావనకు వచ్చాయి.

దేశ భద్రతకు సముద్రమార్గం మీదుగా కూడా ప్రమాదం రావచ్చునని నిన్న సాయంత్రం మీరు అన్నప్పుడు ఏదేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ హెచ్చరిక చేశారని ఒక విలేఖరి అడిగాడు.

ప్రధానమంత్రి: నేను ఏదేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆమాట అన్నానో తెలుస్తూనే ఉన్నది. మీరే గ్రహించవచ్చు.

ప్రశ్న: షేక్ అబ్దుల్లాతో మీరు ఒప్పందానికి వచ్చిన మీదట జమ్ము కాశ్మీర్‌లో కాంగ్రెసు పార్టీ ఇదమిత్థంగా నిర్వహించగల పాత్ర ఏమిటి ?

ప్రధాని: ఇంతకు మునుపు నిర్వహించిన పాత్రయే. పరిస్థితుల ప్రభావంవల్ల కాంగ్రెసు పార్టీ పాత్ర మారిందని నేను అనుకోను.

మరి కొన్ని ప్రశ్నలకు శ్రీమతి గాంధి సమాధానం చెబుతూ, షేక్ అబ్దుల్లాతో తాము ఒక ఒప్పందానికి వచ్చినమాట వాస్తవమేననీ, అయితే అది వ్యక్తిగతమైన ఒప్పందంకాదనీ, అది కాంగ్రెసు పార్టీతోనూ, దాని నాయకులతోనూ కూడా కుదుర్చుకున్న ఒప్పందమనీ తెల్పారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌ను కాంగ్రెసులో విలీనం చేయవలసిందని షేక్ అబ్దుల్లాకు మీరు సలహా ఇచ్చారా ? అని అడగగా, "సలహాలు ఇవ్వడం నాకు ఇష్టం ఉండదు. నేను నా అభిప్రాయాలు తెల్పుతాను. ఇతరులు వాటిని జాగ్రత్తగా పరిశీలిస్తారని ఆశిస్తాను" అని ఆమె ప్రత్యుత్తరమిచ్చారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ ముందు తన భవిష్యత్తు పాత్రను, తనపేరును, లక్ష్యాలను నిర్ణయించుకోవాలని కూడా ఆమె అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో జరుగవలసి ఉన్న ఉప ఎన్నికలను జూన్ 7వ తేదీనుంచి గుజరాత్‌లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలతోపాటు నిర్వహించదలచారా ? అని అడుగగా "అది మన చేతులలోలేదు" అని ప్రధానమంత్రి సమాధానం చెప్పారు.

విమానాశ్రయంవద్ద శ్రీమతిగాంధికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా, ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా, ఆయన మంత్రివర్గ సహచరులు, కాంగ్రెసు నాయకులు, ఉన్నత సివిల్, సైనిక అధికారులు వీడ్కోలు ఇచ్చారు.

ఫాసిస్టు శక్తులతో పోరాటం: రఘునాథ రెడ్డి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 15: సాంఘిక, ఆర్థిక అభివృద్ధిని సాధించే సత్తువ కాంగ్రెసు పార్టీకి మాత్రమే కలదనీ, జైఆంధ్ర ఉద్యమంలో కనిపించిన ధోరణులలో నాలుగవ వంతైనా సాధించడానికి కృషి చేయవలసిందనీ కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఈమధ్య ఇక్కడ సామ్యవాద విద్యాసంఘం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సలహా ఇచ్చారు.

ఫాసిస్టుశక్తులతో పోరాడేందుకు దేశ వ్యాప్తంగా వివిధ సంస్థల మధ్య సమన్వయం సాధించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ రఘునాథరెడ్డి తెల్పారు. వచ్చే నెలలో న్యూఢిల్లీలో జరుగనున్న ఫాసిస్టు శక్తుల వ్యతిరేక జాతీయ మహాసభకు హాజరు కావలసిందిగా యువజనులు, తదితరులకు ఆయన విజ్ఞప్తి చేశారు. 1972 తరువాత ఈ శక్తులు కాంగ్రెసులో అక్రమంగా ప్రవేశించి, సామ్యవాద ప్రగతికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. గ్రామాలలోకి వెళ్లి సామ్యవాద విద్య ఆదర్శాలను జనసామాన్యానికి తెలుపవలసిందిగా కార్యకర్తలకు సలహా ఇచ్చారు. ఉత్పత్తి, పంపిణీ, ఆర్థిక వనరులు ప్రభుత్వ అధీనంలో ఉండాలన్నారు. సామ్యవాద వ్యవస్థలో మధ్య తరగతి ప్రజల పరిస్థితులు మెరుగుపడుతాయన్నారు. సమాజంపై కులతత్వం ప్రభావం అంతరించాలన్నారు. ప్రజాస్వామ్యం పెట్టుబడిదారీ దేశాలలోనేగాని, సామ్యవాద దేశాలలో ఉండదని తెల్పారు.

పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి ప్రజాభ్యుదయంకోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను బాగా ప్రచారం చెయ్యాలన్నారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కొనసాగిస్తున్న ఉద్యమాన్ని ప్రస్తావించి, శ్రీ రామనాథ్ గోయెంకా, శ్రీ బిజూపట్నాయక్‌వంటి వారితోనూ, జనసంఘంతోనూ శ్రీ నారాయణ్ ఎందుకు సంబంధం పెట్టుకున్నారని ప్రశ్నించారు. పరిపాలనా వ్యవస్థను పటిష్ఠం చేయడంకంటే ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడమే శ్రీ నారాయణ్ లక్ష్యమన్నారు.

సభకు డాక్టరు ఎస్. ప్రతాపరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. శేషయ్య, బి. వి. రావు, ఎం. నాగభూషణం రామమోహనరావు కూడా ప్రసంగించారు. (స్వ.వి.)

—:o:—

లండన్, ఏప్రిల్ 15: న్యూస్‌ప్రింట్ ధరలు పెరిగిపోవడం, ప్రకటనలవల్ల ఆదాయం తగ్గిపోవడంతో ఇక్కడ వార్తాపత్రికలు సంక్షోభంలో పడ్డాయి.

పాక్ పోలీసులచే గఫార్‌ఖాన్ అరెస్టు: గృహ నిర్బంధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: ఖాన్అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను పాక్ పోలీసులు అరెస్టుచేసి, ఒక అజ్ఞాత స్థలానికి తీసుకుపోయారని ఆకాశవాణి తెలియజేసింది.

నిర్బంధంలోవున్న ప్రతిపక్ష నాయకుడు అబ్దుల్ వలీఖాన్ తండ్రి అయిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రవాసానికి తిరిగి వెడుతుండగా పాక్ పోలీసులు ఆయనను ఆపి, ఇక్కడ గృహ నిర్బంధంలో వుంచారని యిక్కడ అధికార వర్గాలవారు నిన్న తెలియజేశారు.

వాయువ్య సరిహద్దు రాజకీయాల్లో "పురాణ పురుషుడు"గా గణుతికెక్కి, సరిహద్దు గాంధి అనిపించుకున్న గఫార్‌ఖాన్ వయసు 84 సంవత్సరాలు.

తాము ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రవాసానికి తిరిగి వెళ్లదలిచామని గఫార్‌ఖాన్ యిటీవలనే ప్రకటించారు.

గఫార్‌ఖాన్ రాకపోకలపై ఆంక్షలు తొలుత శుక్రవారంనాడు విధించబడ్డాయని, ఆ చర్యకు కోపోద్రిక్తులై ప్రదర్శనలు జరిపిన వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని ఉర్దూ వార్తాపత్రికలు తెలియజేశాయి.

గఫార్‌ఖాన్ 11 సంవత్సరాల క్రిందట పాకిస్తాన్ విడిచి కాబూల్‌కు ప్రవాసం వెళ్లారు. 1972లో తన కుమారుడి పార్టీ అయిన నేషనల్ అవామీ పార్టీ వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక తిరిగి వచ్చారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆయన కుమారుని అరెస్టు చేశారు. ఇక్కడ ఒక సీనియర్ మంత్రి హత్య అనంతరం వలీఖాన్ పార్టీని ప్రధాని భుట్టో నిషేధించారు.

మాలవీయ, బహుగుణ సమాలోచనలు

లక్నో, ఏప్రిల్ 15: కేంద్ర రసాయనాల, పెట్రోలియం శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణతో నాలుగు గంటలు సమాలోచనలు జరిపారు. రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ వ్యవహారాల పరిణామాలు, రాజకీయ పరిస్థితి వారు సమీక్షించి ఉంటారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి కోరికపై ఈ సమాలోచన జరిగింది.

మంత్రివర్గం విస్తరణ చేసిన తీరును పెక్కుమంది కాంగ్రెసు లెజిస్లేటరులు లోగడ విమర్శించారు. ప్రదేశ్ కాంగ్రెసును ఏర్పరచిన తీరును కూడా విమర్శిస్తూ ప్రధానికి 40 మంది సభ్యులు వినతిపత్రం సమర్పించారు.

శ్రీ మాలవీయ యిక్కడకు వచ్చిన తరువాత లెజిస్లేటరులు కలుసుకున్నారు.

అహింసా విధానం పేరిట అన్నిరకాల వత్తిడి తెచ్చే చర్యలు తెస్తున్నారని శ్రీ మాలవీయా కాంగ్రెసువాదుల సమావేశంలో పేర్కొన్నారు.

శ్రీ జయప్రకాశ్‌తో సమాలోచనలు జరుపాలనే కొంత మంది కాంగ్రెసులో ఉన్నారన్నారు.

పెనమలూరులో కార్మిక శిక్షణ శిబిరం పూర్తి

విజయవాడ, ఏప్రిల్ 15: ఇచ్చటకు 10 కిలోమీటర్ల దూరంలో గల పెనమలూరులో ఆరు రోజులపాటు జరిగిన కార్మిక శిబిరం 9న ముగిసింది.

ఈ కార్మిక శిబిరాన్ని నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ వారు యేర్పాటు చేశారు. గ్రామీణ పేదలలో, కార్మికులలో చైతన్యాన్ని కలుగజేయుటానికై వారిలో విద్యావ్యాప్తిని కలుగజేయడానికి యీ శిబిరాన్ని నడిపారు.

ఈ శిబిరంలో హరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన 45 మందికి, కార్మిక సంఘాలకు చెందిన ఎనిమిదిమందికి శిక్షణ యిచ్చారు.

ఈ శిబిరంలో శిక్షణ పొందినవారు తమ శక్తిని మరింత పెంపొందించుకొనేలుగా మరికొన్ని కార్యక్రమాలను త్వరలో ఏర్పాటు చేస్తారు.

విజయసిద్ధి తరువాత పదవీ స్వీకారానికి సిహనాక్ విముఖత

పెకింగ్, ఏప్రిల్ 15: ఖ్మెర్ రిపబ్లిక్ [illegible] సిహనాక్ [illegible] ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో [illegible]

[illegible]

ఖ్మెర్ రిపబ్లిక్ మాజీ సుప్రీం కమాండర్ అధ్యక్షుడు జనరల్ సక్‌సుత్సఖాన్ బహిరంగ ప్రకటన చేయడంతో సిహనాక్ దళాలు [illegible] నాంఫెన్ నగరంమీద దాడులు ప్రారంభించాయి.

సైనిక ప్రధాన కార్యాలయంమీద నిన్న ఒక తిరుగుబాటు పైలట్ విమానందాడి జరిపి, నాలుగు బాంబులు వేసిన మీదట జనరల్ సక్‌సుత్సఖాన్ నగరంలో 24 గంటల కర్ఫ్యూ విధించారు.

ఆ దాడి జరిపిన పైలట్ [illegible] ఆరెస్టు [illegible] తెలిపారు.

నాంఫెన్‌లో పరిస్థితి

[illegible]



[illegible]

మీరు చేయవలసిందేమిటి? కూపన్ కత్తిరించి, ఇంగ్లీషులో పూర్తి చేసి కాల్గేట్-పామోలివ్ వారికి పంపండి. అందుకు బదులుగా మీరు ఒక ప్రత్యేకమైన డిస్కౌంట్ వౌచర్‌ను అందుకొంటారు. దానితో కాల్గేట్ డెంటల్ క్రీమ్ యొక్క 'ఎకానమీ' సైజ్‌ను రూ.1/- తక్కువ ఖరీదులో, లేక 'జయంట్' సైజ్‌ను 75 పై. తక్కువ ఖరీదులో లేక 'లార్జ్' సైజ్‌ను 50 పై. తక్కువ ఖరీదులో లభింప చేసుకోవచ్చు. అంతేగాకుండా, 'దంతరక్షణకు కాల్గేట్ యొక్క పంథాలు' అన్న కరపత్రము ఉచితంగా లభిస్తుంది.

కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి...రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

COUPON
Colgate Dental Cream D.O.,
C/o. Colgate-Palmolive (India) Pvt. Ltd.,
Post Box No. 1965, Bombay 400 001

Dear Sir,
Please send my discount voucher to:
Name:
Address:

త్వరపడండి! డిస్కౌంట్ వౌచర్ల సంఖ్య పరిమితం!
మీ కూపన్ మే. 14వ తేదీలోగా పంపండి.

OCG.52 TL

కిర్లోస్కర్

ట్రాక్టర్ డి 4006 K

సేల్స్ & సర్వీసు
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003

ఎక్కువ పని చేయించండి అధిక లాభాలు పొందండి

కిర్లోస్కర్ ట్రాక్టర్—పశ్చిమ జర్మనీ సాంకేతిక సహకారంతో నిర్మించబడినది. ఎక్కువ పని చేయటానికి ఆదర్శవంతమైన ట్రాక్టరు. ఒక ఎకరం పొలము కేవలము ఆరు నుంచి ఏడు లీటర్ల డీజిల్‌తోనే దున్నవచ్చును. ఎగుడు దిగుడు రోడ్డుపై 12 టన్నుల లోడును ఒక మైలు దూరం రవాణా చేయటానికి ఒక లీటరు డీజిల్ మాత్రమే కిర్లోస్కర్ ట్రాక్టర్ తీసుకొంటుంది. ఈ ట్రాక్టరుకు ఎయిర్ కూల్డ్ ఇంజను వుండుట ఒక ప్రత్యేకత!

ఈ గుణాలన్ని వుండుట కిర్లోస్కర్ ట్రాక్టర్ యొక్క విశిష్టత.

- డీజిల్ మరియు బాగుచేతల ఖర్చు తక్కువ.
- దృఢమైన తయారు.

ఉత్కృష్టమైన సేవ మరియు సలహా.

బ్యాంకు ద్వారా ఋణాన్ని పొందటానికి సహకరించబడును.

తయారు చేయువారు:
కిర్లోస్కర్ ట్రాక్టర్స్ లిమిటెడ్,
58, ఎమ్.ఐ.డి.సి. ఏరియా,
సాత్పూర్, నాసిక్-422 007



PRATIBHA [illegible] TEL

ఈ క్రింద వివరములకు దయచేసి సంప్రదించండి.

1. మిత్రా ఏజన్సీస్, రాజగోపాలవారి వీధి గవర్నరుపేట, విజయవాడ—2. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఒంగోలు (ప్రకాశం)
2. లక్ష్మి ఆటో ఏజన్సీస్. C/o లక్ష్మి ఏజన్సీస్, మెయిన్ రోడ్, బొబ్బిలి — శ్రీకాకుళం జిల్లా (ఆం.ప్ర.)
3. [illegible] ఆగ్రో ఏజన్సీస్, C/o పాటిల్ & సన్స్, పోస్టాఫీసుకు ఎదురుగా, నల్గొండ (ఆం.ప్ర.)

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. చైత్ర బహుళ పంచమి : 1975 వ సం. ఏప్రిల్ 16 బుధవారం సూర్యోదయం ఉ. 6-01 ని., తిథి పంచమి రా. 1.04, రోహిణి ఉ. 8.02, వర్జ్యం: ఉ. 1.42 మొదలు 3.19 వరకు.

1975 వ సం. ఏప్రిల్ 17 గురువారం ఉ. షష్ఠి రా. 12.17, మృగశిర ఉ. 8.17, వర్జ్యం: ఉ. 4.36 మొదలు 6.11 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒకరేయిని యొసరించిన వనరణ యప్రియము తన మనంబునకును దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథము శ్లేష్ (మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. చైత్ర బహుళ పంచమి : బుధవారం

తెలుగు అధ్యయనం

తెలుగువారి రాష్ట్రం కనుక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషకి తగిన స్థానం ఉండాలను కోవటంలో తప్పులేదు. తెలుగు ప్రాముఖ్యతని పెంచటానికి జరిగే ప్రయత్నాలు ప్రపంచ తెలుగు మహాసభలో ఒక అంశం అవవచ్చు. ఈ సభలకి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాక విదేశాల నుంచి కూడా ప్రతినిధులు వచ్చారు. ఇటువంటి సందర్భంలో తెలుగు నేర్చుకొన టానికి ఇంకా ఎక్కువ వీళ్లు కల్పించాలని ఎందరో అనుకోటం, అనటం సహజం. సభలలో తెలుగు అధ్యయనాన్ని ప్రోత్సహించటానికి పెద్ద పెట్టున ఏర్పాట్లు జరుగుతున్నా యన్న ప్రకటనలు వెలువడ్డాయి. ఆంధ్రప్రదేశ్ వెలుపల ఉన్న వారికి తెలుగు నేర్చుకునే అవకాశాలు అధికం చెయ్యడానికి కూడా ప్రోత్సా హం లభిస్తుందని అధికారంలో ఉన్నవారు అంటున్నారు. ఇటు వంటి ప్రకటనలు తెలుగు అభి మానులు అందరికి ఆనందము కలిగిం చక మానవు. హిందీ, తమిళం మొదలైన భారతీయ భాషలకి లభిస్తున్నటువంటి స్థానం తెలు గుకు కూడా లభించడం మంచిదే. అయితే ఈ సందర్భంలో దేశంలోనే కాక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు స్థానం ఎటువంటిదని ఆలోచించి చూడటంకూడా అవసరం. చదువడం రాయడంతెలిసిన వారి సంఖ్యఎక్కువ అయినప్పుడు ఏ భాష అభివృద్ధి కయినా అవకాశాలు అధికం అవు తాయి. చదువు పరిపాలన మొదలైన వాటిల్లో ఒకభాషవాడకం పెరిగిన కొద్దీ ఆభాషఅభివృద్ధి చెందుతుంది. దురభిమానానికి తావు ఇవ్వకుండా ఇది వరకే చెప్పిన విధంగా తెలుగు అభివృద్ధికి ప్రోత్సాహం తప్పు లేదు. (ఇతర భాషల నుంచి అరువు తెచ్చుకొని తెలుగు పెంపొందిం చని గుర్తు చేసుకోవటానికి ఇదొక అదను. ఇంగ్లీషు మాటలని తెలుగు లోకి తీసుకోవటానికి అంతగా సందేహించ నక్కరలేదు.) ఒక రాష్ట్రంలో ఒక భాష (ఇంగ్లీషుని మినహాయించి) కన్నా ఎక్కువ అధి కారభాషలు ఉండాలంటే ఎన్నో చిక్కులు వస్తాయి. తమిళనాడులో తమిళానికి, పశ్చిమబెంగాలులో బెంగా లీకి ఉన్న స్థానం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుకి ఉండాలంటే తప్పకాదు. ప్రపంచంలో ఎక్కడయినా ఎవరి కయినా వారికి ఇష్టమయిన భాష నేర్చుకోవటానికి అవకాశాలు ఉండటం మంచిదే కాని తెలుగు వారి వలన (ముస్తుతం శ్రీలంక, మలేసియాలలో కనిపించే కొన్ని సమస్యలు ఉత్పన్నమవటం వాంఛ నీయం కాదు.

ఆగ్నేయ రైల్వే పునరుజ్జీవనం

ఉక్కు కర్మాగారాల రైల్వేగా పేరుపొందిన ఆగ్నేయరైల్వే 1955లో ప్రారంభమైనది. బెంగాల్—నాగపూర్ రైల్వేలు, సంబల్‌పూర్ తదితర ప్రాంతాల మీదుగా ఈ రైల్వే నడుస్తోంది. కలకత్తా రేవు పట్టణానికి, పారదీప్, విశాఖపట్నం రేవులకు రాకపోకలు ఈ రైల్వే ద్వారానే జరుగుతాయి.



శ్రీ వి. రామనాథన్
జనరల్ మేనేజర్, ఆగ్నేయ రైల్వే

ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళి కలు భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వడంతో భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్‌లలో కొత్తగా ఉక్కు కర్మాగారాలు వెలిశాయి. టాటా ఐరన్ అండ్ స్టీల్, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కర్మాగారాల విస్తరణ జరిగింది.

1956లో ఉన్న రు. 114.5 కోట్ల మూలధనం 1969 నాటికి రు. 572 కోట్లకు పెరిగింది. 1956లో 18.48 మిలియను మెట్రిక్ టన్నులు, 1960లో 29.06 మిలియను మెట్రిక్ టన్నులు, 1965లో 47.48 మిలియను మెట్రిక్ టన్నులు, 1969 లో 53.43 మిలియను టన్నుల రవాణా జరిగింది. 55.36, 74.50, 100.85, 113.65 మిలియను టన్నులు...

1969—70లో రవాణా ఆరోహణ ప్రారంభమైంది. 1973—74లో రవాణా తగ్గిపోయింది. 1974 జూన్‌నుండి రవాణాపరిస్థితిలో గణనీయమైన మార్పు కలిగి 1974—75లో ఉన్నతస్థాయికి చేరుకున్నది.

ఆగ్నేయ రైల్వే పట్టాలు 30 శాతం రవాణా భారాన్ని మోస్తున్నాయి. 160 మిలియను మెట్రిక్ టన్నుల సరుకు రవాణా ఆగ్నేయ రైల్వే ద్వారా జరుగుతున్నది.

ప్రపంచ తెలుగు మహాసభలు జరిగే హైద్రాబాదులో తెలుగు భాష దుస్థితి

తెలుగుభాష స్థితి హైదరాబాదులో మరీ అధ్వాన్నంగా వుంది. తెలుగులో మాట్లాడితే చాలు చెల్లెటారి వారికంత చెల్లు కడదాకు. ఒక్క ఆటో వాళ్ళే కాదు ఇక్కడ తెలుగు మాట్లాడరు.

సిటీబస్సుల్లో తెలుగుభాష

"ఈ బస్సెక్కడి కెళుతుంది?" సమాధానం లేదు. "ఏ బస్ కిదర్ జాతా హై" అంటే జవాబు. తెలుగు వచ్చినా మాట్లాడరు. కండక్టర్ లను టికెట్ అడిగితే కోటీ, చార్మినార్ అని హిందీలో చెప్పాలి. టికెట్‌లో "కోటీ", "సికింద్రాబాద్" ఇలా వున్నాయి.

కుడు "పెంటి పోదు బస్సులు ఒక్కటే లగి పోదునారు" గొణుక్కున్నారు. కొంత మందిని ఎక్కువగా ఇది రవిందిని కొంత వెళ్ళనివ్వకుండా కండక్టర్లు అడుగుతూ ఉంటారు.

నిత్యజీవితంలో తెలుగుభాష

"బంగారాయిలు ఎలా ఉన్నారు" అని అడగడానికి భయం. ఎక్కడ చూసినా ఉర్దూ, ఇంగ్లీషు...

సినిమా థియేటర్ల వద్ద తెలుగు భాష

వెంకటేశ్‌లో ఏదో తెలుగు సినిమా చూస్తున్నాం. ఇదివరకు చూడ్డానికి రెడీ అయిన పైరు చాలా...

బోర్డులపై తెలుగు

వర్తకులు తెలుగువారి అక్షరాల్లో బోర్డులు వ్రాయించుకుంటారు. ఇంకా వ్యాపారాల పరిస్థితి బోర్డుల్లో తెలుగు కనపడుతోంది.

రచన
శ్రీమతి గోపు అరుణ

[సశేషము]

విశ్వవిద్యాలయాల్లో బోధనా భాషగా తెలుగు: డా. నారాయణరెడ్డి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 15: ఆధునిక భాష పదవి అనుగుణంగా జిల్లాలుకునే శక్తి తెలుగుభాషకు ఉన్నందువల్ల తెలుగును విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనా భాషగా చేసే ప్రయత్నం జరగాలని, తెలుగు సాహిత్య విశ్వకోశ ఆధ్వర్యంలో డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగించారు.

ప్రపంచ తెలుగు మహాసభలో జరిగిన ఈ గోష్ఠికి డాక్టర్ పాటిబండ మాధవశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ దేవులపల్లి కృష్ణ శాస్త్రి ప్రధాన అతిథిగా వేదిక నలంక రించారు.

డాక్టర్ నారాయణరెడ్డి ప్రసంగంలో సంస్కృతాన్ని తెలుగు సాహిత్యాన్ని విశ్లేషిస్తూ...



బాలకాండ యుక్తి సమస్యలు

20 వ సర్గ

దేవతలు గారు: వరం ఇచ్చిరా...
22 ... 24 ... 25 ... 26 ... 23

కేంద్రంలో ... (continued items)

చిత్ర చిత్రం

తల్లిచూపిన దారి

దినఫలం

16-4-75 బుధవారం
శా. సం. 1897 చైత్ర మాసం 26

* మేషం:—ప్రయాణాలలో ...
* వృషభం:— ...
* మిథునం:— ...
* కర్కాటకం:— ...
* సింహం:— ...
* కన్య:— ...
* తుల:— ...
* వృశ్చికం:— ...
* ధనుస్సు:— ...
* మకరం:— ...
* కుంభం:— ...
* మీనం:— ...

— మహేష్

చిత్ర సమీక్ష

జమీర్

మా ఊరి సమస్య

తురమెళ్ల కొరతలు
(10 రు. బహుమతి పొందిన లేఖ)

5000 జనాభాకలిగిన ఈ గ్రామంలో విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేవు.

బి. రాజశేఖరం, తురిమెళ్ల గ్రామం, గిద్దలూరు తాలూకా, ప్రకాశం జిల్లా.

బలిపుటం కొరతలు

తపాలా ఆఫీసు కొరత

జనాభా 1500 కాని మా గ్రామంలో తపాలా ఆఫీసు లేదు.

లేఖలు

ఎయిడెడ్ టీచర్లకు అన్యాయం

ఏది చదవాలి?

బోర్డులు కట్టించాలి

రోడ్డు వంతెన

పగటి ప్రసారాలు

సంక్షిప్త వార్తలు

కందుకూరు

చీరాల

గుంటూరు

శ్రీకాకుళం జిల్లాలో హరి జనులకు ఇళ్లస్థలాలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 15 : ... 39 గ్రామాలకు చెందిన ... మంది హరిజనులకు ఇళ్ళ స్థలాల పట్టాలను భూమి పట్టాలను శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ రామచంద్ర ... పంపిణీ చేశారు. [illegible]

విశాఖ రోటరీక్లబ్ చే బీదపిల్లలకు రోజూ రొట్టె సరఫరా

[illegible]

భీమవరంలో తపాలాబిళ్ళ విడుదల

భీమవరం, ఏప్రిల్ 15 : ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళను భీమవరంలో విడుదల చేశారు. [illegible]

విజయవాడ వార్తలు

[illegible]

దక్షిణ ఆఫ్రికాకు అమెరికా నుంచి యురేనియం: సమితిలో ఆందోళన

[illegible]

మెజిస్ట్రేట్ కోర్టులో రు. 10 వేలు చోరీ

[illegible]

తప్పుచేసిన టీచరును శిక్షించకతప్పదు: పరిషత్ అధ్యక్షుని హెచ్చరిక

[illegible]

అమెరికన్ కాంగ్రెస్ సభ్యుని వెల్లడి

[illegible]

జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం: ఇ.ఎఫ్.డబ్ల్యు.జె. విజ్ఞప్తి

[illegible]

5వ ప్రణాళికలో లఘు పరిశ్రమల ఆధునికీకరణ

[illegible]

మాత్యూ సంఘం ఎదుట బీహారు ముఖ్యమంత్రి సాక్ష్యం

[illegible]

దేశమంతటికీ ఒకే స్కూలు విద్యా ప్రణాళిక: సుబ్రహ్మణ్యం సూచన

[illegible]

బియ్యం, గోధుమరాలు బడిని విపరీతంగా పెంచే సూక్ష్మజీవి

[illegible]

భారత్ కు మానవ హక్కుల లీగ్ నిరసన

[illegible]

వెండి, బంగారం ధరలు

వెండి	రు. 1011.00
బంగారం	రు. 544.00

అనంతపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

[illegible]

బాలురకు, అవివాహిత యువకులకు వృద్ధులకుకూడా సంతాన నిరోధక ప్రచికిత్స

[illegible]

అమ్మకము

... 41206. ... లక్ష్మీనారాయణ్, ... 877, ... రోడ్, హైదరాబాద్—1, ఆంధ్రప్రదేశ్.

ఉచితం!! ఉచితం!!

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా

... మీ చిరునామా తెలుపుతూ ఈ క్రింది చిరునామాకు ... పోస్టు కార్డు వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడా మావే.

ఎస్. జాన్ డేవిడ్,

A. M. G.

పోస్టు బాక్సు—12,

చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

FCI

APPOINTMENT OF DEALERS

THE FERTILIZER CORPORATION OF INDIA LIMITED wish to offer Fertilizer Dealer-ship to UN-EMPLOYED GRADUATES, less than 30 years of age, who can produce documentary evidence of age, Degree, Un-employed status (declaration made on non-judicial stamped paper of Rs. 5 before a Notary Public or a Magistrate) and suitability for dealer-ship from certain vacant Blocks in all the districts of Andhra Pradesh. The applicants should note that only those who are residents of the Blocks for which they want to be considered and who can *arrange funds for carrying out* business on fertilizers are eligible to apply. Interested candidates are advised to write to Regional Manager, Fertilizer Corporation of India Ltd., 5-10-173, Fateh Maidan Road, Hyderabad-500004, so as to reach him before 25-4-1975.

ఎల్ ఐ సి పాలసీదారుల
లాభము కొరకు
నిర్దేశింపబడినది
ఎల్ ఐ సి వారి
ప్రత్యేకమైన
"మీ పాలసీని రక్షించుకోండి"
విన్నపము
అవధి
31 మే, 75 వరకు
పొడిగింపబడినది.

ఎల్ ఐ సి వారి "మీ పాలసీని రక్షించుకోండి" విన్నపము అవధి, మీకు రావలసిన మొత్తములను అతి త్వరితముగా కుదుర్చుకొనుటకు, మీ డిపాజిటు సర్దుబాటు చేసుకొనుటకు, ఆగిపోయిన పాలసీలను ప్రత్యేకమైన తగ్గింపు రేట్లలో పునరుద్ధరించుకొనుటకు, పొడిగించబడినది. ...

నేడే మీ పాలసీని
రక్షించండి
రేపు మీ కుటుంబమునకు
అదే రక్షణ ఇస్తుంది.

లైఫ్ ఇన్సూరెన్స్
కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

65th DRAW ON 10.5.75



HARYANA STATE LOTTERIES

Rs. 4,00,000 IN 5100 PRIZES

First Prize - (1) Rs. 1,00,000/- in cash

Second Prize - (1) Rs. 50,000/- in cash

Third Prize - (1) Rs. 5,000/- in cash or one Refrigerator

Also MINI DRAWS on 22nd and 29th April, 1975

H.K. JAIN, I.A.S., DIRECTOR, HARYANA STATE LOTTERIES, CHANDIGARH

కో ప్ పా ట్రి క్స్
చేనేత వస్త్ర ప్రదర్శనము మరియు 12వ అఖిలభారత చేనేత వారోత్సవములు
విజయవాడ జింఖానా గ్రౌండ్ ఆవరణలో
6-4-1975 నుండి 20-4-1975 వరకు
బుధవారం 16-4-75 కార్యక్రమం: రా.7గం. (1) శ్రీ బి. ఎన్. ఆర్. ... (2) ... నాటకం
ఆంధ్ర చేనేత సహకారసంఘం లిమిటెడ్, విజయవాడ





కాంచనమాల, కాంతకుమారి ప్రభృతులకు సన్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

కాకతీయనగర్, ఏప్రిల్ 15 : ప్రపంచ తెలుగు మహాసభలలో మొదటి రెండవరోజు తెలుగు చలనచిత్రోత్సవ సభ అత్యంత వైభవంగా జరిగింది.

ఆ రోజు తొలిరోజు కన్నా ఎక్కువగా జనం ఉత్సవాలకు విచ్చేశారు. వారి ఉత్సాహాన్ని వారి పురోగమనాన్ని అరికట్టడానికి పోలీసులకు చాలా తిరిగినారనిపించింది.

రెండవరోజు తెలుగు మహాసభలకు అధ్యక్షత వహించిన కాపునమంతరి అధ్యక్షుడు శ్రీ నిదర్శి వెంకటసుబ్బయ్య తమకు సభాధ్యక్షులు చేసిన గౌరవానికి కృతజ్ఞత తెలుపుతూ తనకు గురు తుల్యులైన ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య, కొండా వెంకటప్పయ్య, బులుసు సాంబమూర్తి, కాశీనాథుని నాగేశ్వరరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, బూర్గుల, మాడపాటి రంగారెడ్డి, ఎంత మహాపురుషులు తెలుగు జాతికి చేసిన సేవలు స్మరిస్తూ వారు ఏ మహత్తర ఆదర్శాలకై కృషి చేశారో వాటి సఫలత్వం కృషి చేస్తానని అనాడు ప్రతిజ్ఞ పూనినం మన కర్తవ్యమన్నారు. ఆంధ్రులు అరంభ శూరులేగాని ధీరులు కారని, త్యాగ పురుషులని, మహాత్ముని చేతనే నిశ్వాస బిరుదు పొందినవారు నాగేశ్వరరావు పంతులుగారని, ఎందరో నుండి తులు కవులు మేధావులు తెలుగు తల్లికన్న జాతి రత్నాలని కీర్తించారు. భాషను ఒకే సన్మానాలకన్నా, ఆ మహాపురుషుల సందేశాలను వ్యాపింపజేసి వారి గ్రంథాలను ప్రచురించాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో వున్న తెలుగువారికి తెలుగుభాష, తెలుగు సంస్కృతి నిస్వార్థానికి అన్నివిధాలా సాయం చేయాలని, ఒక కోటి రూపాయలమైనా అందుకు కేటాయించాలని సూచించారు. రెండు ఉత్సవాలలో దెబ్బతినిన్న తెలుగు జాతి సమైక్యతకు శ్రీ వెంగళరావు కృత నిశ్చయులై చేస్తున్న కృషి ప్రశంసనీయమని, తెలుగుజాతి శ్రేయస్సే గాక విశ్వమానవ కల్యాణంలక్ష్యమని, అజ్ఞానాంధకారం ఆర్థిక దారిద్ర్యం నిర్మూలించడానికి ప్రతి తెలుగువాడూ ఒక నాగార్జునుడు కావాలని, శ్రీ కృష్ణదేవరాయలవంటిధర్మ ప్రభువు రావాలని ఉద్బోధించారు.

డా. బి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ నాయని సుబ్బారావు, శ్రీ పువ్వాడ శేషగిరిరావు, శ్రీకోలు భీమన్న, దాశరథి, డా. సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, అలిపిరాల విశ్వం, సాహిత్య వికాసానికి చేసిన కృషిని ఎరుక పరచగా ముఖ్య అతిథి, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ బి. మురహరి వారికి పుష్పమాలలు, శాలువలు, బహుమానములు, పంచిపెట్టారు.

సినిమా పరిశ్రమకు చెందిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి. రామారావు, రేలంగి, సావిత్రి, కాంచనమాల, ఆదుర్తి సుబ్బారావు, బి. ఎన్. రెడ్డి, ఎల్. వి. ప్రసాద్, అంజలీదేవి, సముద్రాల యజ్ఞనారాయణశాస్త్రి, పి. ఆర్. రాజు, బి. నాగిరెడ్డి, పాతూరు నాగభూషణం, బాపు, సాలూరు రాజేశ్వరరావు కుందుర్తి ఆంజనేయులు, తిరుమల రామచంద్ర, అద్యంకి వెంకట రమణయ్య, సుశీల గార్లకు కూడా పుష్పమాలలు, శాలువలు, బహుమానాలు ఇచ్చి సన్మానించారు.

సినీ కళాకారుల సంఘం వారు తెలుగు మహాసభలకు చేసిన సహాయానికి కృతజ్ఞతగా మహాసభలో ఆ సంఘాధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావుకు సన్మానం చేశారు. ఫలకాన్ని బహూకరించారు. ఢిల్లీ ఉత్తర ఆంధ్ర సంఘంవారు ప్రచురించిన సంచికను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆవిష్కరించారు.

శ్రీ చౌదరి సంచిక వివరాలు గురించి, చెప్పగా దానిని శ్రీ బుర్రా వెంకటప్పయ్య ముఖ్యమంత్రికి సమర్పించారు.

చలన చిత్రోత్సవ సభా వివరాలు:—

మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి చలన చిత్ర సంఘాధ్యక్షులు, చలన చిత్రాభివృద్ధికి చేసిన సహాయాన్ని వివరిస్తూ, ఇక నుంచి తెలుగు చలనచిత్ర కళ మూడు పువ్వులు, ఆరుకాయలుగా వెంపొందాలన్న ఆకాంక్షను వెల్లడించారు.

డా. సి. నారాయణరెడ్డి కార్యక్రమానికి సూత్రధారిగా పనిచేస్తూ తెలుగు వెలుగులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి జమున ప్రార్థన సంగీతం పాడారు.

ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించి కేంద్రమంత్రి శ్రీ గుజ్రాల్ రెండు మాటలు తెలుగులో చెపుతూ తెలుగు మాట్లాడేవారు తెలుగు వ్రాసేవారే గాక తెలుగు భాషను ప్రశంసించే తమవంటి వారు కూడా ఈ సభలలో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. తెలుగు ప్రజలకు ఉగాది శుభా కాంక్షలు చెప్పారు. భారత చలనచిత్ర రంగంలో తెలుగు చలన చిత్రాలకు వున్నటువంటి విశిష్టమైన స్థానాన్ని ఆయన ప్రశంసిస్తూ, భారతీయ జీవనాన్ని, తెలుగువారి జీవనాన్ని మెరుగు చేయుడానికి సంగీత సాహిత్య కళల ద్వారా ఎంతో గౌరవం చేసినదన్నారు. తెరమీద వున్నవారే గాక తెరవెనుక వున్నవారు కూడా చేసిన కృషి గొప్పదని ప్రశంసిస్తూ అందరికీ ఈ శుభ సమయంలో తమ ధన్యవాదాలు తెల్పుతున్నామన్నారు.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలియావర్ జంగ్ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ తమకు తెలుగు చెప్పిన తెలుగు పంతులు ఉత్త ముతో కొట్టిన దెబ్బలు తమ కిప్పుడు జ్ఞాపకం వస్తున్నాయని, తెలుగువారెక్కడ ఉన్నా ఒక కుటుంబంగా భావించుకోవాలని తెలుగువారందరికీ తాము 'ముబారక్' తెలుపుతున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు బ్రహ్మాండమైన ఈ తెలుగు మహాసభల కార్యక్రమంలో తెలుగు ప్రజలు చూపిస్తున్న ఉత్సాహ దీక్షలకు జేజేలు అర్పించారు. చిన్నచిన్నలోపాలను మన్నించి సహకరించాలని వేడుకున్నారు. తెలుగుజాతి సమైక్యత, సమగ్రతా బలపడటమే ఈ సభల నిర్వహణలో తమ ధ్యేయమని, తమ ప్రయత్నానికి ప్రజలంతా అన్నివిధాలా దోహదం చేసి తమను ఆశీర్వదించాలని కోరారు.

ఈ క్రింది ధర్మకులు, నటీ నటులు, రచయితలు, కళాకారులకు శ్రీ నారాయణ రెడ్డి పరిచయం చేశాక వారికి సన్మానాలు జరిగాయి.

బి. ఎన్. రెడ్డి, బి. నాగిరెడ్డి, ఎల్. వి. ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు, ఆదుర్తి సుబ్బారావు, రామానాయుడు, డి. వి. ఎస్. రాజు విశ్వేశ్వరరావు, బి. ఎన్. రెడ్డి కృష్ణమూర్తి, పి. ఏ. ఆర్. ప్రసాద్, కమలాకర కామేశ్వరరావు, పసుమర్తి నాగభూషణం, ఛాయాదేవి, నాటిక, సావిత్రి, అంజలి, జమున, శారద కాంచన, సూర్యకాంతం, ఉమాప్రభ, ఛాయాదేవి, బి. సరోజిని సుశీల, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, చిత్తూరు నాగయ్య, అద్రుబ, రామలక్ష్మి, రామరాజు, బి. వి. సుబ్బారావు, రామునాయుడు, తిలక్, లక్ష్మీ ప్రసాద్, సాలూరి బాబా, అంకవరపాడి పెండ్యాల.

సూత్రధారణ చేసిన డా. నారాయణరెడ్డిని శ్రీ పిఠాపురం రంగారెడ్డి సన్మానించారు.

శ్రీ ఎన్. టి. రామారావు కళాకారుల పక్షాన కృతజ్ఞత తెలుపుతూ తెలుగువారి చరిత్రలో ఈ రోజు శుభదినమని, తెలుగు జాతి, వేష భాషలలో, సంస్కృతిలో ప్రత్యేకతను నిలుపుకోవాలని ప్రార్థించారు. చలన చిత్ర పరిశ్రమ ప్రజాహిత కార్యాలలో ప్రభుత్వానికి అండగ ఉంటుందని హామీనిచ్చారు.

ఈ క్రిందివారిని కూడా సభలో సన్మానించారు. టంగుటూరి సూర్యకుమారి, శోభన్‌బాబు, చలం, కృష్ణంరాజు, గుమ్మడి,

పూర్వనటులకు సన్మానం

నాటి కళాకారులను నేటి కళా కారులు పుష్పమాలలతో సత్కరించారు. రాండును మాలను కృష్ణవేణి, జమున, సూర్యకుమారిని, శాంతకుమారిని, కాంచన లక్ష్మి త్రిరాజ్యాన్ని, సావిత్రి, జి. వరలక్ష్మి, అంజలి, మాలతిని, సుశీల, సి. హెచ్. నారాయణరావును అక్కినేని, రేలంగిని, ఎన్. టి. ఆర్., నాగభూషణాన్ని, శోభన్‌బాబు, కమలాకర కామేశ్వరరావుని, డి. వి. ఎస్. రాజు, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి లను గుమ్మడి, పుష్పమాలలతో సత్కరించారు.

సంగర వెంకట సుబ్బయ్యను దుక్కి పాటి మధుసూధనరావు సత్కరించగా తనకు ఆహ్వానం లేకపోయినా వచ్చానని ఆయన చెప్పుకున్నారు.

శ్రీ సాలూరు రాజేశ్వరరావు ఆదినారాయణరావు, ఎం. ఎస్. రెడ్డి. బి. నరసింహారావు, కాశీనాథుని విశ్వనాథ్, సురభి బాల సరస్వతిలను కూడా పుష్పమాలలతో సత్కరించారు.

ఆర్. వి. రమణమూర్తి అభినందనలు చెప్పారు.

శ్రీమతి భానుమతి రామకృష్ణ రెండు పాటలు పాడి తరువాత తాను పూర్వంపాడిన పాటలు టేప్ రికార్డు వేసి వినిపించారు. తర్వాత చలం, శారద, ప్రభాకరరెడ్డి మిక్కిలినేని ముప్పగుహారు ఆగండి, ఆలోచించండి, నాటకను ప్రదర్శించారు. కుమారి పుంజాల నృత్యం చేసింది. శ్రీ కోన ప్రభాకరరావు, (ఎం. ఎల్. ఏ. భక్త రామదాసు ఏకపాత్రాభినయం చేశారు. ఆయనకు కూడా పుష్పమాల సమర్పించబడింది.

శ్రీ వేణుమాధవ్ పూర్వ నటుల గాయకులను అనుకరించారు. సభాసదుల కోరికపై పేరుకుపైవున్న రేలంగిని కూడా అనుకరించారు. శ్రీ ఎస్. రాజేశ్వరరావు, శ్రీ ఎం. ఎస్. రామారావు పాటలు పాడారు.

మొరార్జీ దీక్ష విరమణ ప్రజా విజయం : వాజ్‌పాయ్ ఉద్ఘాటన

వారియాస్, ఏప్రిల్ 15: విజయ వంతంగా నిరాహారదీక్ష ముగించిన శ్రీ మొరార్జీదేశాయ్‌ని గుజరాత్‌లో ఎన్నికలు జూన్‌లో జరుపాలన్న ఆయన న్యాయసమ్మతమైన కోర్కెను పరిశీలించిన ప్రభుత్వాన్ని జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారి వాజపాయ్ అభినందించారు.

గుజరాత్‌లోని ప్రజలకైన, రాజకీయ పార్టీలపైన యిప్పుడు గురుతర బాధ్యత కలదని బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ వాజపాయ్ చెప్పారు.

రాష్ట్రంలోని ఎన్నికలలో జాతీయత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల విశ్వాసం గల పార్టీలు చేతులు కలపాలని అధికార కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా జనతా అభ్యర్థులను నిలబెట్టాలని అన్నారు. అభ్యర్థులు సత్‌శీలం గలవారుగా ఉండాలనిచెప్పారు. సేవాభావంతో మెలగేవారు కావాలన్నారు.

ప్రతిపక్షాలు సమైక్యంగా వ్యవహరించాలని కనీస కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని సూచించారు.

జనసంఘం నాయకునికి లక్ష రూపాయలు పర్సు యిచ్చారు. ఆయన దానిని జిల్లా జనసంఘంకు అందజేశారు.

చంద్రశేఖర్, ధారియాల అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : సకాలంలో సరయిన నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని పార్లమెంటుసభ్యుడు శ్రీ చంద్రశేఖర్ అభినందించారు. ప్రధాని రాజనీతిజ్ఞతను ప్రశంసించారు.

క్లిష్టపరిస్థితిని పరిష్కరించినందుకు మాజీమంత్రి శ్రీ మోహన్‌ధారియా హర్షం వ్యక్తపరుస్తూ, శ్రీమతి ఇందిరాగాంధిని, శ్రీ మొరార్జీని అభినందించారు.

శాసన సభలను రద్దు పరచిన తరువాత ఉపఎన్నికలు జరుపడానికి ఈ సంఘటన నిర్దిష్టమైన సూత్రాలు ఏర్పరచడంలో తోడ్పడగలదన్న ఆశాభావం వ్యక్తపరచారు.

ప్రధాని విజ్ఞతకు, రాజనీతిజ్ఞతకు శ్రీ కృష్ణకాంత్ అభినందనలు తెలిపారు.

శ్రీ మొరార్జీ నిరాహారదీక్ష విరమించడం, గుజరాత్ ఎన్నికల విషయం ప్రకటించడం వల్ల పెద్ద బరువు తీరిందని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ప్రజల విజయమని అభివర్ణించారు.

పాక్‌పై భారత్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 : ఉపఖండంలో సంఘర్షణను, అనుమానాన్ని రేకెత్తించడానికి ఇతరుల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోడానికి పాకిస్తాన్ తన ప్రయత్నాలను కొనసాగించడంపట్ల భారత్ విచారం వ్యక్తం చేసింది.

పాకిస్తాన్ గురించి చెప్పుకోదగినది చాలా ఉన్నా ఆ దేశపు అంతరంగిక వ్యవహారాలపై భారత్ ఎప్పుడూ వ్యాఖ్యానించడం లేదని, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

సిక్కింను భారత్ బలవంతంగా కలుపుకొంటున్నదని, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యాలయం చేసిన ప్రకటనపై భారత ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

పార్టీనుంచి రాజీనామాకు నలుగురు పశ్చిమబెంగాల్ ఎం.ఎల్.ఎ ల నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 15 : నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సంఘం "అకారణంగా చేసిన ప్రతిపాదనలకు" నిరసనగా పార్టీ నుంచి రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ శాసనసభ కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ లక్ష్మీకాంతబోస్ నాయకత్వాన నలుగురు పార్టీ శాసనసభ్యులు నిర్ణయించుకొనడంతో, రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాలలో విచిత్రమైన మలుపు వచ్చింది.

శ్రీ బోస్ నిన్న యిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ కాంగ్రెసుపార్టీలో ఒక వర్గం వారు నియోజకవర్గాల పునర్నిర్ణయసంఘంపై పలుకుబడి చూపారని, తెర వెనుక చాలా సంఘటనలు సంభవించాయని అన్నారు.

ఈ నిర్ణయానికి వచ్చిన మిగతా ముగ్గురు: శాసనసభ్యులు శ్రీ పంకజబెనర్జీ, శ్రీ బరీద్ బరన్‌దాస్ (ఉత్తర కలకత్తా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి), శ్రీ సోమెన్‌మిత్రా.

నేటి నుండి ప్రాక్టీసుతో
విజయవాడ — ఊర్వశి
70 ఎం. ఎం. ...
2 తెలుగు ...
కిల్ దెమ్ ఆల్ అండ్ కమ్ బ్యాక్ ఎలోన్ (ఎ)

ఏజెంట్లు కావలెను
క్రింది పట్టణాలకు ఆంధ్రపత్రిక దినపత్రిక, ... ఏజెంట్లు కావలెను.
ఊరు	జిల్లా
...	గుంటూరు
...	"
...	"
...	"
మేనేజర్ ఆంధ్రపత్రిక









దంతవ్యాధులు నివారించే కొత్తరకం చక్కెర తయారీ

లండన్, ఏప్రిల్ 15 : బ్రిటిష శాస్త్రజ్ఞులు తాము కొత్తరకం సహజమైన చక్కెరను తయారు చేశామని, అది నోట్లోపళ్ళను పాడు చేయకపోగా పళ్ళు పాడు కావడాన్ని నిరోధించేట్లుగా కనిపిస్తున్నదని తెలియజేశారు.

ఈ చక్కెరపేరు క్జైలిటోల్. కర్రలు, ఫలాలు, మొదలైన వాటినుంచి దీన్ని తయారు చేస్తారు.

క్జైలిటోల్ మామూలు చక్కెర అంత తియ్యగానూ వుంటుందని, అయితే దీని తయారుకు చెప్పుకో దగ్గంత హెచ్చుగా ఖర్చవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఈ చక్కెర తిన్నవారికి మామూలు చక్కెర తిన్నవారికన్నా పదింట మూడువంతులు తక్కువగా పళ్ళ వ్యాధులు వచ్చినట్లు 125 మంది పెద్దలపై రెండు సంవత్సరాలపాటు జరిపిన పరీక్షలు వెల్లడించాయి.

లాలాజలంలో మార్పులు తెచ్చి ఇది పళ్ళవ్యాధులను నివారించవచ్చును కూడానని ఇతర పరీక్షలు సూచించాయి. ఈ పరీక్షలింకా పూర్తి కాలేదు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S Radhakrishna. Vijayawada Phones. 75667 & 75226.